సిబ్బంది సమ్మెతో తాగునీటికి ఇబ్బందులు

ప్రజాశక్తి - సామర్లకోట

ఐదు రోజులుగా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టడంతో మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది వారి సమస్యల పరిష్కారం కోరుతూ కొద్ది రోజులుగా సమ్మెలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాగునీటి సరఫరా విషయంలో అధికారులు నాలుగు రోజులుగా ప్రత్యామ్నాయ సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం వారు కూడా అందుబాటులో లేకపోవడంతో తాగునీటి సరఫరాకు పలు ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడింది. తాగునీటి సరఫరా విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. ప్రజలు ప్రైవేట్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయించాల్సి వచ్చింది.

ఇదేం బాదుడు బాబూ...

పెరిగిన విద్యుత్ ఛార్జీలతో ప్రజల బెంబేలు

సర్దుబాటు, సర్‌ఛార్జీలతో ఆర్థిక భారం

ప్రజాశక్తి - యంత్రాంగం

సాధారణంగా విద్యుత్ వాడకం తగ్గితే బిల్లులో తగ్గుదల కనిపిస్తుంది. కాని నవంబర్, డిసెంబర్ నెలల బిల్లుల్లో యూనిట్లు తగ్గినా విద్యుత్ ఛార్జీలు మాత్రం పెరిగిపోయాయి. కారణం సర్‌ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలే. వాడుకున్న కరెంటు కంటే ఈ అదనపు ఛార్జీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాడుకున్న దానికంటే రెండు మూడు రెట్లు అదనంగా కరెంటు బిల్లులు రావడంతో 'ఈ బాదుడు మేం తట్టుకోలేం బాబూ' అంటూ గగ్గోలు పెడుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సంలో వాడుకున్న కరెంటకు సంబంధించి ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలను ప్రస్తుతం వసూలు చేస్తున్నారు. ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఎ2 పేరుతో ఇవి ప్రస్తుత బిల్లుతో వస్తున్నాయి. సర్‌ఛార్జీలతో కలిసి వీటిని వసూలు చేయడంతో ప్రతి విద్యుత్ వినియోగదారునిపై ఈ భారం పడుతుంది. 15 నెలల పాటు ఈ భారం పడనుంది. నవంబర్‌లో ఎఫ్‌పిపిసిఎ ఛార్జి వసూలు చేయగా డిసెంబర్‌లో ఎఫ్‌పిపిసిఎ2ను కూడా కలిపి వసూలు చేస్తున్నారు. ఒక్కో కుటుంబం పై రూ.100 నుంచి రూ.500 వరకూ అదనపు భారం పడుతుంది. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీలు గుప్పించిన కూటమి నేతలు నేడు అధికారంలోకి వచ్చిన ఆరునెలలకే సర్దుబాటు ఛార్జీల పేర భారం మోపడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేం బాదుడు బాబూ అంటూ నోళ్ల వెళ్లదీస్తున్నారు.

SCNO 1433078401003655
NAME SMT.N.ADI LA.
ADDR DOWLESWARAM
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 1.0KW
CONNECTED LOAD 1.0KW
MNo 4634941 MF:1.0

READING		MONTH	STS
PRES KWH	1655	10-12-2024	1
PREV KWH	1589	07-11-2024	1
AVG UNITS			185
BILLED UNITS			66
RMD			0.67KVA

ENERGY CHRG	189.18
FIXED CHRG	10.00
CUST CHRG	30.00
ED	3.96
SURCHARGES	25.00
ED INT	0.03
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	153.95
FPPCA2 CHRG	105.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.12
BILL AMOUNT	517.00
GOVT SUBSIDY	24.00
BILL AFT SUB	493.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	401.77
NET BILL	894.77

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన ఎన్.ఆదిలక్ష్మి కుటుంబం ఎర్రకొండపై నివాసం ఉంటోంది. ఆమె ఇంటికి సంబంధించి కరెంటు బిల్లు ఎప్పుడూ రూ.250 మించి రాదు. డిసెంబర్ బిల్లులో 66 యూనిట్ల కరెంట్‌ను వాడుకున్నట్టు చూపారు. కాని బిల్లు మాత్రం రూ.894 రావడంతో అవాక్కైంది.66 యూనిట్లకు ఎనర్జీ ఛార్జి 189.18 కాగా ఫిక్స్‌డ్ ఛార్జి రూ.10, కస్టమర్ ఛార్జి రూ.30, ఇడి ఛార్జి రూ.3.96, సర్‌ఛార్జి రూ.25, ఎఫ్‌పిపిసిఎ రూ.153, ఎఫ్‌పిపిసిఎ2 కింద మరో రూ.105, ఎఎఫ్‌టి పేరుతో రూ.401 వేశారు. వెరసి మొత్తం బిల్లు రూ.894 వేయడంతో ఆమె లబోదిబోమంటుంది. వాడుకున్న కరెంటుకు నాలుగు రెట్లు ఛార్జీ వేశారని వాపోతోంది

వినియోగం తగ్గినా అదనంగా బిల్లులు

చెముడులంకకు చెందిన తమ్మన శ్రీనివాస్‌కు నవంబర్ నెలకు సంబంధించి 190 యూనిట్లకు రూ.950 బిల్లు వచ్చింది. డిసెంబర్‌లో కరెంటు వాడకం తగ్గింది. డిసెంబర్‌లో 187 యూనిట్లు మాత్రమే వాడుకున్నారు. డిసెంబర్‌లో రూ.1,048 బిల్లు వచ్చింది. గతనెల కంటే మూడు యూనిట్లు తగ్గినా కరెంటు బిల్లు తగ్గక పోగా గత నెలకంటే అదనంగా రూ.98 వచ్చింది. డిసెంబర్ నెలలో సర్‌ఛార్జి రూ.25, ఎఫ్‌పిపిసిఎ రూ.86, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జి రూ.76 అదనంగా వచ్చింది. వాడుకున్న కరెంటు కంటే రూ.187 అదనంగా చెల్లించాల్సి వచ్చింది. దీనిపై శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ భారాలు వేయబోమని చెప్పి ఇప్పుడు ఇలా అడ్డగోలుగా భారాలు వేయడం సబబు కాదన్నారు.

79 యూనిట్లకు రూ.986

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంకలో కె.నాగేశ్వరావు కుటుంబం నివాసం ఉంటోంది. నవంబర్ నెలలో వీరింటికి 70 యూనిట్లకు రూ.832 బిల్లు వచ్చింది. ఇందులో సర్‌ఛార్జి రూ.150, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జి రూ.34 వేశారు. డిసెంబర్‌లో 79 యూనిట్ల కరెంట్ వాడుకున్నారు. దీనికి రూ.986 బిల్లు వచ్చింది. ఇందులో సర్‌ఛార్జి రూ.150, ఎఫ్‌పిపిసిఎ 72, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జి రూ.34 వేశారు. యూనిట్ల పరంగా వాడుకున్న 79 యూనిట్లకు రూ.491.85 అయితే అదనంగా రూ.494.15 పడింది. అసలు వాడుకున్న దానికంటే కొసరు ఛార్జీలే అధికంగా ఉండటంతో లబోదిబో మంటున్నాడు.

ADDR CHEMUDULANKAALAMURU
CAT :2 PH :1
SCAT : LT Commercial - Commercia
CONTRACTED LOAD 1.539KW
CONNECTED LOAD 1.539KW
MNo 3012860 MF:1.0

READING		MONTH	STS
PRES KWH	10281	05-12-2024	1
PREV KWH	10202	04-11-2024	1
AVG UNITS			84
BILLED UNITS			79
RMD			0.51KVA

ENERGY CHRG	491.85
FIXED CHRG	115.42
CUST CHRG	40.00
ED	79.00
SURCHARGES	150.00
ED INT	0.14
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	72.86
FPPCA2 CHRG	37.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.27
BILL AMOUNT	986.00
GOVT SUBSIDY	0.00
BILL AFT SUB	986.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	0.00
NET BILL	986.00
DUE DATE	19-12-2024

32 యూనిట్లు తగ్గినా బిల్లులో మాత్రం మార్పు లేదు

ఆలమూరు మండలంలోని మడికిలో గంగిశెట్టి దొరబాబు నివాసం ఉంటున్నారు. ఆ ఇంటికి అక్టోబర్ నెలకు కరెంటు బిల్లు 215 యూనిట్లగాను 1139 రూపాయలు వచ్చింది. అలాగే డిసెంబర్ నెల విద్యుత్ బిల్లు 183 యూనిట్లకు గాను 1138 రూపాయలు వచ్చింది. అయితే విద్యుత్ వినియోగం తగ్గిన బిల్లు యధాతథంగా రావడంతో వారు ఆవేదన చెందుతున్నారు.

ఉరి తాళ్లతో నిరసన తెలుపుతున్న జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు

ఉరితాళ్లతో జీడిపిక్కల కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మూసివేసిన జీడి పిక్కల ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసివేసి 28 రోజులు గడుస్తున్నా యాజమాన్యం, ప్రభుత్వం గానీ కనీసం స్పందించలేదన్నారు. ఫ్యాక్టరీ మూసివేయడంతో 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.వీరబాబు, గోవింద్, కృష్ణారావు, ధర్మాజీ, ఒ.దుర్గాప్రసాద్, గోపి, లోవరాజు, శివ, జయలక్ష్మి, అన్నపూర్ణ, దుర్గ, చంటి, శివలక్ష్మి తదితరులు ఉన్నారు.

పులి కదలికలపై ఫారెస్ట్ సిబ్బంది నిఘా

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

గిరిజన ప్రాంతాలైన బురదకోట, దారపల్లి ప్రాంతాల్లో పులి కదలికపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచామని, ట్రాప్ కెమేరాలు ఏర్పాటు చేశామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.దుర్గారామ్ ప్రసాద్ తెలిపారు. గిరిజన ప్రాంతవాసులు పులి కదలికలపై ధైర్యంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. పులి సంచరిస్తున్న ప్రాంతాలైన లంపకలోవ, రౌతుపాలెం తదితర గ్రామాల్లో పొలాల్లోనూ, అటవీ ప్రాంతాల్లో జంతువులను వేటాడటానికి కరెంటు వైర్లు పెట్టడం తమ దృష్టికి వచ్చిందని తక్షణమే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అటవి ప్రాంతాల్లోను, సబ్ ప్లాన్ ప్రాంతాల్లో కరెంటు వైర్లు పెట్టకుండా ఎలక్ట్రికల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి ఫారెస్ట్ అధికారులకు సహకరించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పులి సంచరిస్తోందని, పాదాలు పంట పొలాల్లో ఉన్నాయని ఫోన్ చేసి గందరగోళం సృష్టిస్తున్నారని తెలిపారు. అటువంటి పాదముద్రలు ఉంటే అటవీశాఖ అధికారులకు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వాలన్నారు.

ట్రాప్ కెమేరాలు అమరుస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తనిఖీలు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి విక్రాంత్ పాటిల్ శుక్రవారం తనిఖీ చేశారు వార్షిక తనిఖీల్లో భాగంగా ఇన్వెస్టిగేషన్ కేసులు, వాటి సంబంధించి రికార్డులను సుమారు రెండు గంటలపాటు క్షుణ్ణంగా పరిశీలించారు. అన్నవరం స్టేషన్ పరిధిలోని ఇన్వెస్టిగేషన్ కేసులు పెండింగ్, వాటి పురోగతిపై ఎస్ఐ హరిబాబును వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో క్రైమ్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమ అధికారులకు కొన్ని సూచనలు ఇచ్చామని తెలిపారు ఇక్కడ జాతీయ రహదారి ఉండడం వల్ల ప్రమాదాలు, దొంగతనాలు జరిగేందుకు అవకాశం ఉంటుందని, సిబ్బంది గస్తీ నిరంతరంగా ఉండాలని, అన్నవరం క్షేత్రానికి రద్దీ సమయాల్లో అధిక సంఖ్యలో యాత్రికుల రాకతో వారికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా బందోబస్తును పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆయన వెంట పెద్దాపురం డిఎస్‌పి హరినాథరాజు, ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు పాల్గొన్నారు.

సమస్యలపై 104 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి -కరప

తమ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో 104 ఉద్యోగులు అరట్లకట్ట సర్పంచ్ గోపి సత్యవేణికి శుక్రవారం వినతిపత్రం అందించారు. 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ ఉద్యోగులు వేతనాలను సకాలంలో చెల్లించాలని, 104 వైద్య సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒలకు జిఒ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, డిఎస్‌సి ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు వి. ఇందుమతి పాల్గొన్నారు.

సర్పంచ్ కు వినతి పత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

కూటమి నాయకుల కుమ్ములాట

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కొండెవరం గ్రామ సచివాలయంలో కూటమి నాయకుల కుమ్ములాట శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం తమకు ఇవ్వడం లేదని మాజీ ఎంపిటిసి గాది రాజబాబు, వేమగిరి రాంబాబు, టిడిపి ఎంపిటిసి దుళ్ల సత్తిబాబు తదితరులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి కొండవరం సచివాలయంలోవిచారణ చేపట్టారు. విచారణ జరుగుతుండగా జనసేన నాయకులు, కార్యకర్తలు సచివాలయానికి చేరుకొని అధికారులను నిలదీశారు. జనసేన నాయకులకు తెలియకుండా టిడిపికి చెందిన వారితోనే విచారణ చేపట్టడం ఏమిటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు దీంతో టిడిపి, జనసేన నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గత కొంతకాలం నుంచి టిడిపి వర్గీయులను పట్టించుకోవడం లేదని, ఇలా అయితే తాము టిడిపికి రాజీనామాలు చేస్తామని హెచ్చరించడంతో విచారణ చేపట్టేందుకు వచ్చిన అధికారులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

కుటమి పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం

ముగిసిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-కాకినాడ

జెఎన్‌టియుకెలో ఈ నెల 9 నుంచి జనరేటివ్ ఎఐ ఫర్ డేటా అనలిటిక్స్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ కెవి.రమణ, ఐక్యూఎసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జివిఎస్‌ఆర్.దీక్షితులు, యుసిఇకె సిఎస్ఇ విభాగాధిపతి, వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణయ్య, ఎంఎస్ఎంఇ ప్రతినిధి వి.స్వప్న వేదికనలంకరించగా సిఎస్ఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎన్‌ఎస్‌ఎస్‌ఎస్‌ఎన్.ఉషాదేవి, డాక్టర్ ఎస్.సురేఖ కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొఫెసర్ కెవి. రమణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వ్యవస్థాపకులుగా మారిన తర్వాత ఎందరికో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చునన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించి ఐదేళ్ల ప్రోగ్రామ్ ప్రవేశపెడుతోందని, రాష్ట్రంలోని జెఎన్‌టియుకె, ఆంధ్రా యూనివర్శిటీలకు మాత్రమే ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించేందుకు అవకాశం లభించిందన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా ఎఐ ఆధారిత నూతన ఆవిష్కరణలు చేపట్టడంతో పాటు వ్యవస్థాపకులుగా తయారు కావచ్చునన్నారు. ప్రొఫెసర్ ఎంహెచ్‌ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జెఎన్టియుకెలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఇప్పటివరకు 10 ప్రోగ్రామ్‌లను ఎఐ ఆధారిత ప్రోగ్రామ్‌లుగా రూపొందించినట్టు తెలిపారు. ప్రొఫెసర్ జివిఎస్‌ఆర్.దీక్షితులు, ప్రొఫెసర్ ఎన్.రామకృష్ణయ్య, ఎంఎస్‌ఎంఇ ప్రతినిధి వి.స్వప్న మాట్లాడుతూ మాట్లాడారు. అనంతరం వర్క్ షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు, రీసోర్స్‌పెర్సన్స్‌కు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు, అధ్యాపకులు, జెఎన్ టియుకె, అనుబంధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ కెవి.రమణ

5వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలకు ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా పని చేస్తున్నామన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, సెలవులు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మె శిబిరంలో సంఘ నాయకులు కెవి.రమణ, ఆకుల రామకృష్ణ, స్వామి, భాస్కర్, భద్రరావు, పి.సాయి కృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె.బషీర్, ఎం.శివ, ఎం.భద్రరావు, బి.రవిచంద్ర కుమార్, జి.సతీష్, సత్తి రాజు, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో పాల్గొన్న ఇంజినీరింగ్ కార్మికులు



వైసిపి రైతు విభాగం ఆధ్వర్యాన భారీ ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

రైతులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యాన అన్నదాతకు అండగా వైసిపి పేరుతో గురువారం రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైసిపి జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఇతర సీనియర్ నాయకులు మాట్లాడారు. ఏడు నెలల పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోగా కక్షపూరిత రాజకీయాలకు పూనుకున్నారన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తల మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. రైతుల సమస్యలను, రైతులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలపై ఎవరైనా అడిగితే వారిపై తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక పేరుతో దోపిడీ, లిక్కర్ పాలసీ ద్వారా టిడిపి నాయకులు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. వైసిపి హయాంలో వైయస్సార్ రైతు భరోసా పేరుతో క్రమం తప్పక రైతులను ఆదుకున్నట్టు తెలిపారు. తాను అధికారంలోకి వస్తే రైతులకు ప్రతి ఏటా రూ.20,000 ఇస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు ఈ ఏడు నెలల కాలంలో రైతులు ఇబ్బందుల్లో ఉంటే కనీసం ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలా కూడా లేదన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సబ్సిడీ ఇవ్వలేదని, పంటల బీమా పథకాన్ని ఎత్తేసారన్నారు. గత ప్రభుత్వంలో తాము రైతులు నష్టపోకుండా బీమా చెల్లిస్తే ప్రస్తుత ప్రభుత్వం తాము ఎటువంటి బీమా చెల్లించేది లేదని ఎవరి బీమా వారే కట్టుకోవాలని రైతులను మోసం చేశారన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి తగిన మద్దతు ధర ఇచ్చామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా ధాన్యానికి మద్దతు ధర లేకుండా దళారుల చేతులలో రైతులు మోసపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని కన్నబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీత, ముద్రగడ పద్మనాభం, ద్వారపూడి చంద్రశేఖరరెడ్డి, యనమల కృష్ణుడు, మాజీ ఎంఎల్‌ఎలు, మాజీ చైర్మన్లు, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకినాడలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

ప్రత్తిపాడు ధర్మవరంలో రైతులకు అండగా వైసిపి కార్యక్రమం ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు ఇచ్చిన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం కాకినాడలో జరిగిన ధర్నాకు కార్యకర్తలు అనుచరులతో వెళ్లారు.

ఆదిత్య యూత్ ఫెస్ట్ కలర్స్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో యూత్ ఫెస్ట్ కలర్స్-2025 పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వర్ణమయస్వప్నం ఈ యూత్ ఫెస్టివల్. ఉత్తేజ పరిచే సాంస్కృతిక ప్రదర్శనలు, నవ్వించే స్కిట్‌లు, అమ్మాయిల ఫ్యాషన్ డ్రస్‌ల సరదా, చిరుతిళ్లు లభించే అంగళ్లు ఇలా ఎన్నో హంగులతో మరో ప్రపంచంలో విహరిస్తున్న అనుభూతిని కలిగించే ఆదిత్య కలర్స్ ఫెస్ట్‌ను జనవరి 09, 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆదిత్య యూనివర్సిటీ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో అద్భుతంగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలను అభిమానాన్ని అందుకున్న ఆదిత్య యూత్ ఫెస్ట్ కలర్స్ కొంత విరామం తర్వాత మరలా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఫెస్ట్‌కు సంబంధించి వివిధ విభాగాలకు కమిటీలను నియమించినట్టు సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాసరావు, ప్రో. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రామశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎ.రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్ కుమార్, డాక్టర్ విశాల్ చవాన్, ఎస్‌టివిఎస్.కుమార్, ఎ.విజయ భార్గవి, వివిధ విభాగాల డీన్స్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆదిత్య యాజమాన్యం, సిబ్బంది

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజోలు

ప్రమాద ఘటనలో గాయపడిన యువకుడి చికిత్స పొందుతూ మృతి చెందాడని శుక్రవారం పోలీసులు తెలిపారు. రాజోలు మండలంలో సోంపల్లి శివాలయం సమీపంలో గురువారం రాత్రి రెండు మోటర్ సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో శ్రీమన్గోదావరి జిల్లా పాశర్లపూడి కు చెందిన కొరత్తి బాబీ(కర్రీక్) గాయపడ్డాడు. చికిత్స కోసం అతనిని కాకినాడ జిజిహెచ్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బాబీ సొంత పనులని మిత్రం బైక్ పై మండపేట వైపు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై మృతుని తల్లి దుర్గ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ కుమార్ తెలిపారు.

సారా విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

సర్కిల్ పరిధిలోని నాటు సారా విక్రయిస్తున్న వారిపై ఆలమూరు ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని శుక్రవారం అరెస్ట్ చేశారు. మండలంలోని మడికి కి చెందిన యు.శాంతకుమారి, మండపేట మండలంలోని ఏడిదకి చెందిన యార్లగడ్డ వీరవేణిలు నాటు సారా విక్రయిస్తుండగా మొత్తం 10 లీటర్ల సారాతో అదుపులోకి తీసుకున్నామని ఆలమూరు ఎక్సైజ్ సిఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను ఆలమూరు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా వారికి ఆయన రిమాండ్ విధించారు. ఈ దాడుల్లో సిఐ నాగేశ్వరరావుతో పాటు ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు

నకిలీ కరెన్సీ నోట్ల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

నకిలీ కరెన్సీ నోట్లు తయారుచేసి, చలామణి చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.లక్షా 33,500 నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా హనుమాన్ జంక్షన్ సమీపంలోని వీరవల్లి కేంద్రంగా 12 మంది ముఠా సభ్యులుగా ఏర్పడి నకిలీ కరెన్సీ నోట్ల ముద్రణ చేస్తూ ఆ నోట్లను చలామణి చేస్తున్నారని తెలిపారు. ఈ నకిలీ కరెన్సీ ప్రింటింగ్ కు వాడిన ప్రింటర్లు, ల్యాప్‌టాప్, ఇతర పరికరాలను నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నకిలీ కరెన్సీ నోట్ల ముఠాలో ప్రధాన నిందితులు రాజోలు మండలం తాటిపాక మఠంకు చెందిన పాస్టర్ కోళ్ళ వీర వెంకట సత్యనారాయణ, అనపర్తికి చెందిన సత్తి వీర రాఘవ రెడ్డి, కృష్ణా జిల్లా గన్నవరానికి చెందిన షేక్ మస్తాన్‌లను అరెస్టు చేసిన పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగ నోట్లు ముఠా అరెస్టుకు కృషి చేసిన పోలీసు అధికారులను ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

దుకాణాలపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడలో శుక్రవారం ఎరువుల పురుగు మందుల షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీస్‌లో ఎరువుల అమ్మకాల్లో బుక్ బ్యాలెన్స్, గ్రౌండ్ బ్యాలెన్స్ తేడాలు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేశారు. గంగా ట్రేడర్స్ దుకాణంలో వివిధ రకాల మందులను సీజ్ చేశారు. విజిలెన్స్ సిఐ టివిఎస్.రాజు, తునికలు కొలతల ఇన్‌స్పెక్టర్ పి.సరోజిని ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కెవి.సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదుకు స్పందన

ప్రజాశక్తి - సామర్లకోట

టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆ పార్టీ పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ 26వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదును వెంకటరమణ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ చినరాజప్ప పర్యవేక్షణలో పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి మహిళలు సైతం ముందుకు వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా, మహిళా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు సభ్యత్వం తీసుకున్న వారికి రెండేళ్ల కాలంలో రూ.ఐదు లక్షల బీమా, విద్యా వైద్య రంగంలో సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, నక్క శ్రీనివాసరావు, మల్లిపూడి గంగాధర్ పాల్గొన్నారు.

ఫోన్ పే ద్వారా బిల్స్ చెల్లించొద్దు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీకి సంబంధించిన ట్యాక్స్ బిల్లులు ఫోన్‌పే ద్వారా ఎవరికి చెల్లించవద్దని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. 7569778380 ఫోన్ నెంబర్ నుంచి మున్సిపాలిటీకి కట్టవలసిన ట్రేడ్ లైసెన్స్, రెన్యువల్ సొమ్ము ఫోన్ పే చెయ్యమని అడుగుతున్నారన్నారు. ఇటువంటి ఫోన్ కాల్స్‌ని ఎవరూ నమ్మవద్దన్నారు. ఎవరికి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించవద్దన్నారు. ఫేక్ కాల్స్‌తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూముల పరిరక్షణ

ప్రజల భూముల పరిరక్షణకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. గురువారం పలుచోట్ల సదస్సులు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

తాళ్లరేవు ప్రజల భూముల పరిరక్షణకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి రాయుడు సునీత తెలిపారు. పటవల పంచాయతీలో సర్పంచ్ పినిపోతు చినకామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. తాగునీటి చెరువు నిర్మాణానికి సుమారు 6:50 ఎకరాల స్థలం కేటాయించాలని తహశీల్దార్ త్రినాథరావుకు కోరారు. ఈ సదస్సులో 16 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని డిటి సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయుడు గంగాధర్, భజన సత్తిబాబు, బోనం శ్రీనివాస్, ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాయినాథం ప్రజలు పాల్గొన్నారు.

కాజులూరు కోలంకలో రెవెన్యూ సదస్సులో డిటి శ్రీనివాస్ మాట్లాడారు. సదస్సులో 25 దరఖాస్తులు రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. ఈ సదస్సులో సర్వేయర్ మూర్తి, వీఆర్ఓలు దేగల సుబ్రహ్మణ్యం, సర్వేయర్లు కూరటి రాజు సంధ్య, కర్రెడ్ల దుర్గ, కర్రెడ్ల సత్యభవ, సింహాచలం ఆర్ఐ వేగేశ్వరరావు, స్థానిక నాయకులు దాట్ల బుచ్చిబాబు, సర్పంచులు భూపతిరాజు చిట్టిరాజు, చిరపూరి సత్యనారాయణ రాజు, దాట్ల విజయ గోపాలరాజు పాల్గొన్నారు.

రౌతులపూడి రైతుల భూమి సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఎస్.పైడిపాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసిన వారం రోజుల్లో సమస్య సమస్య పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి నరేష్ పాల్గొన్నారు.

కరప ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయంతో వ్యవసాయ భూములు సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారని రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. నడకుదురులో సచివాలయం వద్ద తహశీల్దార్ ఎం.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఎల్ఎ పంతం నానాజీ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని తహశీల్దార్ చదివి వినిపించారు. భూ సమస్యలపై పలువురి నుంచి ఎంఎల్ఎ ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, గ్రామ సర్పంచ్ దేగల సత్యకుమారి, బండారు మురళి, భాష్యర్ తమ్మయ్య, మెండు గోవింద, గొల్లపల్లి శేఖర్, ఎం.వీరబాబు, సింగంపల్లి నాగేశ్వరరావు, యాసలపు దుర్గాప్రసాద్, సిహెచ్.చంద్రబాబు, వై.విష్ణు, ఆర్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.

పెదపూడి రామేశ్వరం, వేండ్ర గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో తహశీల్దార్ పి.సీతాపతిరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతాపతిరావు మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి మార్పులు, భూముల కొలతల్లో తక్కువ, ఎక్కువ, ఆన్‌లైన్‌లో భూ సమస్యలపై రైతులు దరఖాస్తులు అందించి పరిష్కారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం సర్పంచి కొటికలపూడి చినబాబు, వీఆర్ఓలు కర్రెడ్ల రమేష్‌బాబు, లంక కుమార్, ఎంపిటిసి సభ్యుడు ఎం.సూరిబాబు, రిటైర్డ్ తహశీల్దార్ కోలా సత్యనారాయణ, వల్లీనీడి హేమశంకర్, మారిశెట్టి బుజ్జి, నాగిరెడ్డి శ్రీను, బదిరెడ్డి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం చంద్రమాంపల్లిలో సచివాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ కె.కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్‌డిఒ శ్రీరమణి ప్రసంగించారు. భూమి సమస్యలు ఉన్నవారు దరఖాస్తులు అందజేస్తే వాటిని పరిశీలించి పరిష్కరిస్తారన్నారు. అనంతరం ఆమె పంచాయతీ రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. సదస్సులో ప్రజల నుండి 13 దరఖాస్తులు అందాయని డిటి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ వెంకటేశ్వరరావు, గ్రామ సర్వేయర్ సుష్మాన్, సాగర్, రేలంగి బుజ్జి, రేలంగి వెంకట్రావు, మాజీ సర్పంచ్ కంటిపోయిన వెంకటేశ్వరరావు, వెన్నా వెంకటేష్, కంటిపోయిన ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

కరపలో అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

పెద్దాపురం సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీరమణి

తాళ్లరేవు సదస్సులో మాట్లాడుతున్న ఎంపిపి రాయుడు సునీత

అర్జీదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్

సాగునీటి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాజులూరు, గొల్లప్రోలు

సాగునీటి సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసామని తహశీల్దార్ శివకుమార్ తెలిపారు. మండలంలో ఎనిమిది నీటి సంఘాల ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. కాజులూరులో ఓటర్లు ఎక్కువగా ఉండటంతో ఎంపిపి పాఠశాల, సచివాలయం 1, 2 జిల్లా పరిషత్ పాఠశాల మరో ఎంపిపి పాఠశాలలో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం 8 గంటల నుండి 9:00 గంటల వరకు వచ్చిన వారు మాత్రమే ఓటు వేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎటువంటి రామాంజనేయ సంఘటనలు జరగకుండా పోలీసు ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. గొల్లప్రోలు మండలంలో సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహశీల్దార్ కెవి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా 20 నీటి సంఘాలు పాల్గొంటాయని, పుష్కర కాలువకు సంబంధించి వన్నెపూడి, ఎ.విజయనగరం రైతులు దుర్గాడ ఎన్నికల కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

బీచ్ పార్కులో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్, కుడా వైస్ చైర్పర్సన్ భావన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ సాగర తీరాన ఉన్న బీచ్ పార్కును కమిషనర్, కుడా అధికారులతో కలిసి పరిశీలించారు. బీచ్ పార్కును సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రోడ్డు, డిజైనర్ మద్య గ్రీనరీ, ఆర్ట్ వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 20న బీచ్ పార్కులో ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట కుడా సెక్రటరీ కాళీబాబు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

బీచ్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

జర్నలిస్టులపై దాడికి నిరసనగా ధర్నా

ప్రజాశక్తి-పిఠాపురం

కడప జిల్లా పులివెందులలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన సాక్షి టివి, సాక్షి రిపోర్టర్లపై దాడి చేయడాన్ని నిరసిస్తూ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పిఠాపురం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, రక్షణ కల్పించాలని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఇది సరైన విధానం కాదని, మీడియాపై దాడి చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమి లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పటవల రెవెన్యూ పరిధిలోని అసైన్డ్ భూమి లబ్ధిదారులకు పట్టాలివ్వాలని సిపిఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు కోరారు. శుక్రవారం పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ త్రినాథరావుకు లబ్ధిదారులతో కలిసి ఈశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1977ల, 1983, 84లో రెండు దఫాలుగా సుమారు 100 మందికి, ఒక్కొక్కరికి సుమారు 0.50 సెంట్లు చొప్పున 50 ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వీరిలో 50 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారని మరో 50 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. దీనిపై తహశీల్దార్ త్రినాథరావు మాట్లాడుతూ రికార్డులను పరిశీలించి సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని అన్నారు.



మాజీ సిఎం వైఎస్ జగన్‌తో తలారి దొరబాబు

వైసిపి సామర్లకోట మండల అధ్యక్షునిగా తలారి దొరబాబు

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి మండల అధ్యక్షునిగా వికె.రాయపురం గ్రామానికి చెందిన తలారి దొరబాబు నియమితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దొరబాబు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న నేపథ్యంలో ఆయనకు పదవి అప్పగించారు. దొరబాబు భార్య వికె.రాయపురం గ్రామ సర్పంచ్‌గా గతంలో ఎన్నికయ్యారు. దొరబాబుకు పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

శ్రీలలిత రైస్ ఇండస్ట్రీస్‌లో ఐటి తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీలలిత రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల్లో శుక్రవారం ఆదాయ పన్ను శాఖ బృందాలు సోదాలు చేపట్టాయి. యాజమాన్యానికి సంబంధించిన అన్ని కార్యాలయాల్లో, బంధువులు, సిబ్బంది ఇళ్లల్లో కూడా ఈ సోదాలు నిర్వహించారు. ఈ దాడులకు సంబంధించి ఐటి శాఖ అధికారులు శుక్రవారం రాత్రి వరకు ఎటువంటి సమాచారాన్ని విడుదల చేయలేదు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అన్ని కోర్టుల్లో ఈ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు రాజీమార్గం ద్వారా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆదిత్యలో ఎల్‌వైఎఫ్ సినిమా ఆడియో రిలీజ్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆవరణలో ఎల్‌వైఎఫ్ సినిమా ఆడియో రిలీజ్ కార్యక్రమం శుక్రవారం విద్యార్థుల సమక్షంలో ఎంతో ఉత్సాహంగా సాగింది. ఎల్‌వైఎఫ్ నూతన దర్శకుడు పవన్ కేతరాజు దర్శకత్వంలో హీరో హర్షవర్ధన్, కాశికా కపూర్ హీరోయిన్‌గా ప్రధాన పాత్రలో ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్‌పి.చరణ్ నటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొదటి పాటను విడుదల చేశారు.

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలో పలు పాఠశాలలో విద్యార్థులకు దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, బ్యాక్ లిఫ్టింగ్, మత్తు పదార్థాల అనర్థాలు, సైబర్ క్రైమ్ వంటి నేరాలపై సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ శివనాగు శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నీలాద్రిరావుపేటలోని శ్రీకిరణ్ హైస్కూల్లో వివిధ రకాల సైబర్ క్రైమ్ నేరాలు, మోసాల గురించి, మహిళా రక్షక్ అవేర్‌నెస్ గురించి, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పనులను పరిశీలిస్తున్న డిఇ రామకృష్ణయ్య

రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ డిఇ పి.వి.రామకృష్ణయ్య శుక్రవారం పరిశీలించారు. కరకుదురు, పెదపూడి, పైన, వేండ్ర గ్రామాల్లో పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటీవల రూ.3.49 కోట్ల నిధులతో 55 సిసి రోడ్ల పనులు ప్రారంభించామన్నారు. ఈ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రోడ్ల నిర్మాణ పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

క్రీడలకు బాలిక ఎంపిక

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 18 నుంచి 24 వరకు కేరళలో జరుగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ మహిళా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు పట్టణానికి చెందిన కెఎస్ఎస్ శ్రావణి ఎంపికయ్యారు. విజయవాడలోని మేరీ స్టెల్లా కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఆమె కృష్ణా యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యింది. గతంలో పిఠాపురం నుంచి ఐదుసార్లు జాతీయ జట్టుకు ఎంపికయ్యింది. ఆమెను పిఠాపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మొగలి కాశీ విశ్వనాథం, జిల్లా కార్యదర్శి బొజ్జ మాణిక్యాలరావు, జిల్లా సభ్యులు కె.సుందర కుమార్, ఎస్.అర్జున, గరిపాటి దుర్గాప్రసాద్, బొజ్జ సతీష్ అభినందించారు.

15న వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మండల కేంద్రమైన ఏలేశ్వరంలో ఆదివారం నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సాయి శంకర్ నేత్రాలయ సౌజన్యంతో కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి ప్రఖ్యాత వైద్యులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లజోళ్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆపరేషన్లు చేయనున్నామని ఆయన తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో సాయంత్రం ఓపి సేవలు

ప్రజాశక్తి - యానాం

ప్రజల సౌకర్యార్థం స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఈ నెల 16 నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 7:30 గంటల వరకూ ఓపి సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వైద్య శాఖాధికారి టి.రవి శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

పోలీసు స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న ఎస్పీ

పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు

ప్రజాశక్తి-రౌతులపూడి

రౌతులపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంలో నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. శాంతి భద్రతల విషయమై రాజీ పడవద్దని సిబ్బందిని ఆయన ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత విషయమై నియామకానికి చర్యలు చేపడతానని తెలిపారు. ఆయన వెంట డిఎస్పీ హరినాథరావు, సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మహిళా సాధికారితకు 'బీమా సఖి' దోహదం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల భారతీయ జీవిత బీమా సంస్థ ద్వారా ప్రధానమంత్రి ప్రారంభించిన బీమా సఖి ఎంతో దోహదపడుతుందని పెద్దాపురం ఎల్ఐసి బ్రాంచ్ ఎబిఎం కమలరాజ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మహారాణి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన బీమా సఖిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్త్రీ తన సాధికారతను నిరూపించుకోవడానికి ఈ స్కీమ్ దోహదపడుతుందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 70 ఏళ్ల వయసు కలిగిన మహిళలకు జీవిత బీమా సంస్థ ద్వారా మూడేళ్ల పాటు ఎల్ఐసి ఏజెంట్లుగా శిక్షణ ఇస్తామన్నారు. డెవలప్మెంట్ ఆఫీసర్ సిహెచ్.నరేంద్ర, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె శిబిరంలో పాల్గొన్న దొరబాబు, నాయకులు

కార్మికుల సమ్మెకు వైసిపి నేతల మద్దతు

ప్రజాశక్తి - సామర్లకోట

తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు వైసిపి నేతలు మద్దతు ప్రకటించారు. సామర్లకోట మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి, కొప్పిరెడ్డి ఆవాల లక్ష్మీనారాయణ, పాగా సురేష్ కుమార్, నేతల హరిబాబు, మర్రి శేషారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో శుక్రవారం పెద్దాపురం-రాజమహేంద్రవరం ఎడిబి రోడ్డు, రామేశంపేట పుట్టగొడుగుల ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో నలుగురు మహారాణి కళాశాల విద్యార్థులు సూపర్‌వైజర్లుగా ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలను కంపెనీ జనరల్ మేనేజర్ బి.మల్లికార్జున, గ్రోయింగ్ ఇన్‌ఛార్జి వై.దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి గాయత్రేశ్వరి, కామర్స్ లెక్చరర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో శుక్రవారం బంగారం, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా వేద పారాయణం చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, వేద పండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినది

పి గన్నవరం మండలం, కుందాలపల్లి పి.పి.పాలెం గ్రామ కాపురస్తులు దాసిరెడ్డి దొరబాబు అను నేను వీర రాఘవులు, డోర్ నెంబర్ 2-26-1, డాక్యుమెంట్ నెం: 877/1983, సర్వే నెంబర్ 55-4 గల 0.20 సెంట్ల భూమికి సంబంధించిన డాక్యుమెంట్ కుందాలపల్లి నుండి పి.గన్నవరం సెంటర్ కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది. దొరికిన వారు దయచేసి ఈ క్రింది అడ్రసు కి అందజేయగలరు.

దాసిరెడ్డి దొరబాబు
తండ్రి: వీర రాఘవులు, డోర్ నెంబర్ 2-26-1
పి.పి.పాలెం ,కుందాలపల్లి పిన్: 533229.
పి.గన్నవరం మండలం
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
ఫోన్: 7569131555.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.18/2024

కుడుపూడి దుర్గా లక్ష్మి మరియు ఇతరులు ...వాదులు
మరియు
D3:వాసంశెట్టి భరత్ కుమార్ S/o.late మాధవరావు వయసు 44 సంవత్సరములు, వేమవరప్పాడు ,అమలాపురం మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
...3వ ప్రతివాది

పై నెంబరు దావా లో 3వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా సమన్లు పంపగా మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకోకుండా తప్పించుకొనుచున్నారని కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన చేయడమైనది. ఈ కేసు వాయిదా ది. 21-01 -2025 తేదీన ఉన్నది. కావున ఆరోజు మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు కోర్టులో హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

శ్రీ కోర్టు వారి అనుమతితో
కాండ్రేగుల వర ప్రసాద్
అమలాపురం,అడ్వకేట్
అమలాపురం 12-12-2024
సెల్:9393003681

CHANGE OF NAME

I. KADHIRI GURUMURTHY (old Name) s/o Satyam, R/O D.NO. 48-7-1, kambala Vari street Jagannaickpuram, Kakinada urban, Kakinada District, A.P state 533002, have changed my name from KADHIRI GURUMURTHY (old name) to KADIRI GURUMURTHY (New name) Henceforth, I shall be known as KADIRI GURUMURTHY for all purposes

IN THE COURT OF THE HON'BLE VIth ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.597/2016 in O.S.No.145/2016

Between:
Ummidi Subbarao ...Petitioner/Plaintiff
and
1) Obilisetti Suryanarayana Murthy (died) and others ...Respondents/Defendants
To: Respondents/Defendants:
2: Obilisetti Satyavathi, W/o. (late) Suryanarayana Murthy, aged 68 years, House wife, R/o. D.No.29-1-20, Cinema Road, Kakinada.
4: Batchu Naga Ratna Kumari, W/o. Appla Swamy, aged 45 years, House wife, R/o. D.No.4-1-56, Cinema Road, Kakinada.

పై నెంబరు పిటిషన్‌దావాలో 2వ మరియు 4వ రెస్పాండెంట్/ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా పంపిన నోటీసులను స్వీకరించడానికి తిరస్కరించినారు. కావున శ్రీ కోర్టు వారు మీరు 30-12-2024 సంబరం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం 10.30 గంటలకు కోర్టు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.MOHAN KUMAR
Advocate & Notary
#9-285, Gopikrishna Colony, Turangi, Kakinada Rual - 533016
Cell: 9989154470